ఒక్క చాన్స్ ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

- ఎన్నికల ప్రచార ముగింపు సభలో దేవినేని అవినాష్
- చుట్టుగుంట సర్కిల్ నుంచి శిఖామణి సెంటర్ వరకు రోడ్‌షోలో పాల్గొన్న అవినాష్



రోడ్‌షోలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న దేవినేని అవినాష్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. ఎన్నికల ప్రచార ఆఖరి రోజు అయిన శనివారం సాయంత్రం దేవినేని అవినాష్ 6వ డివిజన్ పరిధిలోని చుట్టుగుంట సర్కిల్ నుంచి విశాలాంధ్ర రోడ్డు మీదుగా నిమ్మతోట సెంటర్, ఏడో డివిజన్ పరిధిలోని నైస్‌బార్ జంక్షన్, శిఖామణి సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తూర్పులో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేయడం ఖాయమని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ఐదు సార్లు వెళ్లిన ఏకైక పార్టీ తమదేనని పేర్కొన్నారు. ప్రజలకు ఏకష్టం వచ్చినా వెంటనే గుర్తుకు వచ్చేది వైఎస్సార్ సీపీయేనని చెప్పారు. వైఎస్సార్ సీపీ హయాంలో తూర్పు నియోజకవర్గంలో రూ.950 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు, రూ.674 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించామని వివరించారు. రాష్ట్రంలో పులివెందులతో పాటుగా తూర్పు నియోజకవర్గానికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇచ్చి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో రెండు సార్లు తాను ఓటమి పాలైనా ఏ రోజూ వెనుకంజ వేయకుండా ప్రజాసేవకు ముందుకొచ్చానని తెలిపారు. నిత్యం ప్రజలకు అండగా ఉండటమే తనకు తెలుసునని అన్నారు. పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న గద్దె రామ్మోహన్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదన్నారు. వైఎస్సార్ సీపీకి ఒక చాన్స్ ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని మరింతగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేస్తే మురిగిపోయినట్లేనని, వైఎస్సార్ సీపీకి ఓట్లు వేస్తే మన పిల్లల భవిష్యత్తుకు పునాది వేసినట్లేనని తెలిపారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు అమర్, మాధురి, రెహనాతో పాటుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అవినాష్ వెంట ఉన్నారు.



ప్రచారంలో పాల్గొన్న అభిమానులు

పేదలందరికీ సంక్షేమ పథకాలు

గుణదల(విజయవాడ తూర్పు): పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ చెప్పారు. నియోజకవర్గం పరిధిలోని 2, 3, 5 వ డివిజన్‌లలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగించారని తెలిపారు. కుల మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించారని పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు పక్కా ఇళ్లు నిర్మించడం, పింఛన్ల పంపిణీ, అమ్మ ఒడి, రైతు భరోసా, వాహన మిత్ర వంటి పథకాల ద్వారా అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చాని వెల్లడించారు. ప్రజా క్షేత్రంలో జగనన్నకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక టీడీపీ, జనసేన నాయకులు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కుట్రలో భాగంగా విజయవాడ సిద్ధం సభలో జగన్‌పై హత్యాయత్నం చేశారని తెలిపారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గద్దే రామ్మోహన్ ఓటమికి గురికాక తప్పదని పేర్కొన్నారు. గత పదేళ్లుగా తూర్పు ఎమ్మెల్యే గా పనిచేస్తున్న ఆయన ప్రజా సమస్యలను ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. కేవలం సొంత వ్యాపారాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో కాల్‌మనీ , సెక్స్ రాకెట్ కుంభకోణాలకు కీలక పాత్రధారిగా గద్దే రామ్మోహన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి పనులు తానే చేసినట్లుగా గొప్పలు చెప్పుకుని నీచ రాజకీయాలను బయటపెట్టారని తెలిపారు. తూర్పు నియోజకవర్గ ప్రజలకు గద్దే పై విశ్వాసం లేదన్నారు. ఈ సారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. 2వ డివిజన్ కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలాకుమారి, 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేత్కర్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు దుర్గమ్మ సన్నిధిలో ఆది శంకరాచార్యుల జయంతి



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఆదివారం ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రావిచెట్టు వద్ద ఉదయం 8–30 గంటలకు ఆదిశంకరాచార్యుల విగ్రహానికి పంచామృత అభిషేకాలు, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం ఆది శంకరాచార్యుల విగ్రహంతో నగరోత్సవ సేవ జరుగుతుందని ఆలయ వైదిక కమిటీ పేర్కొంది.

అలరించిన వీణ వాద్య కచేరీ



విజయవాడకల్చరల్: శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో సంగీత మూర్తి త్రయంలో ఒకరైన శ్యామశాస్త్రి, త్యాగరాజ స్వామివారి జయంతి సందర్భంగా సత్యనారాయణపురంలోని సంస్థ కార్యాలయంలో శనివారం సంగీత సమితి నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరీ సంగీత వైభవాన్ని చాటింది. సంగీత సమితి విద్యార్థినులు త్యాగరాజస్వామి, ముత్తుస్వామి దీక్షితార్ రచించిన కీర్తనలను వీణపై పలికించారు. సంగీత సమితి ప్రధాన కార్యదర్శి సీవీ రావ్ మాట్లాడుతూ కర్నాటక సంగీతంలో ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి, త్యాగరాజస్వామిలను మూర్తిత్రయం అంటారని తెలిపారు. సంగీతానికి ఎల్లలు లేవని శాస్త్రీయ సంగీతాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. బాల బాలికలను ప్రోత్సహించడానికి జాతీయ స్థాయిలో సంగీత పోటీలను ప్రతీ ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జగనన్నకు అండగా బ్రాహ్మణ సామాజిక వర్గం

- ఎన్నికల్లో విజయాన్ని అందిస్తాం
- ఏపీఐడీసీ చైర్‌పర్సన్ పుణ్యశీల

భవానీపురం(విజయవాడపశ్చిమ):ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజికవర్గాన్ని ఆదరించి, గౌరవిస్తున్నారని ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ బండి నాగేంద్ర పుణ్యశీల అన్నారు. అటువంటి మంచి మనసున్న జగనన్న ప్రభుత్వానికి బ్రాహ్మణ సామాజికవర్గం యావత్తు రానున్న ఎన్నికల్లో విజయాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు. విద్యాధరపురంలోని వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎన్నికల ప్రధాన కార్యాలయంలో శనివారం బ్రాహ్మణ పెద్దలతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చంద్రబాబు పాలనలో బ్రాహ్మణుల అభ్యున్నతికి రూ.500 కోట్లు కేటాయిస్తామని ప్రకటించి కేవలం రూ.216 కోట్లు మాత్రమే విడుదల చేశారని గుర్తు చేశారు. సీఎం జగనన్న గడిచిన 59 నెలల్లో రూ.792 కోట్లు మేరకు వివిధ సంక్షేమ పథకాలను ఇంటి వద్దే అందించారని చెప్పారు. వంశపారంపర్య అర్చకత్వ విధానాన్ని చంద్రబాబు తీసేస్తే సీఎం జగనన్న దానిని పునఃరుద్ధరించి వారిని ఆదుకున్నారని పేర్కొన్నారు. టీటీడీ పరిధిలోని పురోహితులకు 150 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇవ్వడం, దేవాలయాల్లోని అర్చకులకు రిటైర్మెంట్ లేకుండా జీవితాంతం దైవ సేవ చేసుకునే అవకాశం కల్పించిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. కృష్ణా పుష్కరాల పేరుతో చంద్రబాబు విజయవాడలో 40 గుళ్లు, గోశాల కూల్చేస్తే దేవదాయ శాఖ మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు వాటన్నింటిని పునర్నిర్మించారని చెప్పారు. జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకునేందుకు బ్రాహ్మణ సామాజికవర్గం అంతా సిద్ధంగా ఉండాలని కార్పొరేటర్ శర్వాణి మూర్తి, మాజీ కార్పొరేటర్ గండూరి మహేష్ పిలుపునిచ్చారు. కోవిడ్ కష్టకాలంలో బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు దాదాపు రూ.200 కోట్లు రుణాలు ఇచ్చి ఆదుకున్నారని గుర్తు చేశారు. అలాగే బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా చేయూత పథకం ద్వారా ఒకొక్కరికి రూ.15వేలు చొప్పున 45వేల మంది బ్రాహ్మణ ఆడపడుచులకు రూ.75వేలు ఇచ్చిన ఘనత సీఎం జగనన్నదన్నారు. బ్రాహ్మణ సామాజికవర్గం ఐక్య వేదిక కన్వీనర్ జింకా చక్రధర్ మాట్లాడుతూ నగరంలో బ్రాహ్మణ భవన్ నిర్మాణం ఆవశ్యకతపై వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని ఇటీవల కలిసి వివరించానని పేర్కొన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

వేసవిలో గోవులపై ప్రత్యేక పర్యవేక్షణ



దూడలను పరిశీలిస్తున్న ఈవో రామరావు



మజ్జిగ పంపిణీని పరిశీలిస్తున్న ఈవో

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):పెరుగుతున్న ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో ఉన్న గోవులు, దూడలకు ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు వాటి పర్యరక్షణకు చర్యలు తీసుకోవాలని దుర్గగుడి ఈవో కేఎస్ రామరావు తెలిపారు. దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలను ఈవో రామరావు శనివారం పరిశీలించారు.

అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ గణపతి విగ్రహం ఆవరణలో ఉన్న రెండు గోశాలను పరిశీలించడంతో పాటు అందులో ఉన్న దూడల పరిశీలించారు. గోవులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా గోశాలలో ఫ్యాన్‌తో పాటు కూలర్‌ను అందుబాటులో ఉంచినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. అదే విధంగా ఎండ తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో వాటికి వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని చలివేంద్రంలో భక్తులకు పంపిణీ చేస్తున్న మజ్జిగ వితరణను పర్యవేక్షించారు.

నాడు-నేడుతో అధునాతన హంగులు..



ఆధునిక క్లాస్ రూమ్



పటమటలంకలోని కొమ్మా సీతారామయ్య జెడ్పీ స్కూల్ విద్యార్థినులు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు ఎన్నో సత్ఫలితాలనిస్తున్నాయి. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చేశారు. సర్కారీ స్కూళ్లు కార్పొరేట్‌కు మించి ఉన్నాయి. అన్ని రకాల ఆధునిక హంగులు ప్రభుత్వ బడుల్లో కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తెచ్చారు. ఇంగ్లీషు మీడియం విద్య, డిజిటల్ బోధనతో విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపడుతున్నాయి. స్కూల్ యూనిఫామ్, పోషకాహారం అందిస్తూ పేదలు సైతం ఉన్నత విద్యను అభ్యసించేలా జగనన్న ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.

–లబ్బీపేట(విజయవాడతూర్పు)



క్లాస్‌రూమ్‌లో డిజిటల్ బోర్డుపై బోధన




అధునాతనంగా రూపుదిద్దుకున్న సింక్

చిన్నారి వైద్యానికి దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): సంవత్సరం వయసుగల అబ్దుల్ సఫియా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుంది. పటమట సనత్‌నగర్‌కు చెందిన ఇమ్రాన్ చిరు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. చిన్నారి సఫియా హాస్పటల్‌లో చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు చాలా వరకు ఖర్చు చేశారు. ఈ క్రమంలో వారు వైద్య ఖర్చుల కోసం దీవెన ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. దీంతో శనివారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ తరుపున గ్రూప్ సభ్యులు యాంటీ కరప్షన్ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, అజిత్‌సింగ్‌నగర్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ హాస్పటల్‌కు వెళ్లి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఆపదలో ఉన్న పేదవారికి సహాయం అందచేసి చేయూత ఇస్తున్న దీవెన ఫౌండేషన్ సభ్యులకు బాధితురాలి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ సిటీ పోలీసు పక్షాన స్థాపించిన దీవెన ఫౌండేషన్ సభ్యులు సహాయ, సహకారాలతో పేదలకు విద వైద్యం ఖర్చుల నిమిత్తం తమ వంతుగా ఆర్థిక సాయం అందచేస్తున్నామని, సహకరిస్తున్న గ్రూప్ సభ్యులందరికి ధన్యవాదాలు తెలియచేశారు.



ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేద్దాం- మన జగనన్న ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకువద్దాం



తూర్పు నియోజకవర్గ ఓటరు మహాశయులారా ఆలోచించండి

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో గత **58** నెలల్లో రూ.**673** కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, పార్కులు, రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఫ్లై ఓవర్లు, విద్యుత్ సబ్ స్టేషన్లు మరియు రూ.**924** కోట్లు సంక్షేమ పథకాలు రూపంలో అందాయి.

అభివృద్ధి ఇలా రూ.673 కోట్లు

- రీటైనింగ్ వాల్ కి వెచ్చించిన మొత్తం	రూ.370 కోట్లు
- కృష్ణమ్మ జల విహారం పార్క్ కోసం	రూ.12.50 కోట్లు
- బెంజ్ సర్కిల్ రెండో ఫ్లై ఓవర్	రూ.110 కోట్లు
- మూడు సబ్ స్టేషన్లు	రూ.21 కోట్లు
- మనబడి నాడు - నేడు	రూ.20 కోట్లు
- మౌలిక సదుపాయాల కోసం కాలనీ ల్లో	రూ.140 కోట్లు

- భ్రమరాంబపురంలో ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషన్ - ప్రభుత్వాసుపత్రిలో నాడు - నేడు ద్వారా రూ. **170 కోట్లు**
- 19వ డివిజన్లో షాది ఖానా నిర్మాణం - సూపర్ స్పెషాలిటీ బ్లాక్ కు ఇచ్చినవి రూ.**30 కోట్లు**
- రెల్లీస్ కాలనీలో ఇళ్ళ పట్టాల పంపిణీ - ఇళ్ల స్థలాల **32,211** పంపిణీ కోసం రూ.**300 కోట్లు**
- అన్ని పేటల వారికి కలిపి రామలింగేశ్వర నగర్ లోని స్మశానవాటిక కోసం **80 లక్షల**తో అభివృద్ధి చేయటం జరిగింది

గత 58 నెలలుగా నియోజకవర్గంలోని ప్రతి గడపను సందర్శించి ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొంటూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న శ్రీ అవినాష్ దేవినేని గారికి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించుకుందాం... మరింత అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సాధించుకుందాం.

పథకం	లబ్ధిదారులు	పొందిన మొత్తం
వైయస్ఆర్ పింఛన్ కానుక	21596	375.47
వైయస్ఆర్ చేయూత	34661	కోట్లు
వైయస్ఆర్ ఆసరా	30602	64.99 కోట్లు
వైయస్ఆర్ సున్నా వడ్డీ	3869	119.17 కోట్లు
వైయస్ఆర్ బీమా	678	20.40 కోట్లు
జగనన్న తోడు	22443	6.39 కోట్లు
జగనన్న చేదోడు	9639	22.44 కోట్లు
వైయస్ఆర్ కళ్యాణ మస్తు	111	9.64 కోట్లు
అర్చకులు, ఇమామ్, పాస్టర్లు	30	83.25 లక్షలు
వైయస్ఆర్ కాపు నేస్తం	7651	36 లక్షలు
వైయస్ఆర్ ఈబీసీ నేస్తం	4256	11.48 కోట్లు
వైయస్ఆర్ లా నేస్తం	125	6.39 కోట్లు
వైయస్ఆర్ నేతన్న నేస్తం	5	1.50 కోట్లు
వైయస్ఆర్ వాహనమిత్ర	7485	1.20 లక్షలు
జగనన్న అమ్మ ఒడి	20235	7.49 కోట్లు
జగనన్న విద్యాదీవెన	16294	28.33 కోట్లు
జగనన్న వసతిదీవెన	18430	27.09 కోట్లు
వైయస్ఆర్ మత్స్య కార భరోసా	114	17.85 కోట్లు
విద్యార్థులకు ట్యాబ్ లు	2515	11.40 లక్షలు
వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ	32189	8.30 కోట్లు
ఆరోగ్య ఆసరా	2478	67.78 కోట్లు
సీఎంఆర్ఎఫ్ / ఎల్ఓసి	327	1.22 కోట్లు

మొత్తం 900.38 కోట్లు

అవినాష్ దేవినేని అనే నేను

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే

2వ డివిజన్
- లూర్థ్ నగర్ బెత్లహాం నగర్ నుండి వచ్చే వర్షపు నీటి మరియు మురికి నీటి సమస్య నుండి కుమ్మరి బజారుకు శాశ్వత పరిష్కారం కల్పిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న ఇల్లు పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.
- కార్మిక నగర్ ప్రాంతంలో ఉన్న లైబ్రరీని అభివృద్ధి చేస్తాము.
- యారం వారి వీధిలో గల అంబేద్కర్ భవన్ కు అన్ని హంగులతో అభివృద్ధి చేస్తాము.

3వ డివిజన్
- డివిజన్ ప్రాంతంలోని పంట కాలువ సమస్యను పరిష్కరిస్తాము.
- రజకుల చెరువు పరిధిలో ఉన్న ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.
- ESI హాస్పిటల్ మరియు పులికట్ల ప్రాంతంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాము.
- కొండ ప్రాంతంలో ఉన్న ఇళ్ల పట్టాలను రెగ్యులర్ చేయిస్తాము.
- గుణదల కొండ ప్రాంతంలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తాము.

4వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న కాలనీలను అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న పార్కులు మొత్తం అభివృద్ధి చేసి లైట్లు వేయిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను పరిష్కరిస్తాము.

5వ డివిజన్
- క్రీస్తు రాజపురం కొండపైన మంచినీళ్ల ట్యాంక్ కట్టిస్తాము.
- 5వ డివిజన్ లోని కొండ ప్రాంతం అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న ఇల్లు పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.

6వ డివిజన్
- 6వ డివిజన్ లోని కొండ ప్రాంతం అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరిస్తాము.

7వ డివిజన్
- 7వ డివిజన్ లోని కొండ ప్రాంతం మొత్తం అభివృద్ధి చేస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.

8వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న మంచినీళ్ల పైప్ లైన్లు పునరుద్ధరిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- ఇజ్రాయిల్ పేట ప్రాంతంలో కరెంటు సదుపాయం కల్పిస్తాము.

9వ డివిజన్
- డివిజన్ పరిధిలో కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

10వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ ప్రాంతంలో ఉన్న వాసవి నగర్ రోడ్డు ను తార్ రోడ్డుగా వేయిస్తాము.

11వ డివిజన్
- డ్వాక్రా మహిళల మీటింగ్ కొరకు గది ఏర్పాటు చేయిస్తాము.
- APIIC కాలనీ & P&T కాలనీ ప్రాంతంలో వర్షం నీళ్లు నిలవకుండా తగు చర్యలు తీసుకుంటాము.

12వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో అవసరమైన ప్రతిచోట మంచినీళ్ల పైప్ లైన్లు వేయిస్తాము.
- డ్రైనేజీ లోడ్ ఎక్కువ ఉన్నచోట కొత్త డ్రైనేజీ పైప్ లైన్లు వేయిస్తాము.

13వ డివిజన్
- డివిజన్ పరిధిలో జిమ్ సౌకర్యం కల్పిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్ల మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

14వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో అవసరమైన ప్రతిచోట మంచినీళ్ల పైప్ లైన్లు వేయిస్తాము.
- దర్శిపేట ప్రాంతం నుండి చేపల మార్కెట్ వరకు కొత్త స్టోమ్ వాటర్ డ్రైన్స్ కట్టిస్తాము.

15వ డివిజన్
- డివిజన్ పరిధిలో నూతన హైస్కూల్ నిర్మిస్తాము.
- రామలింగేశ్వర్ నగర్ లోని గాంధీ కాలనీ నుండి గాయత్రి రోడ్డు వరకు కింద ప్రాంతంలో నివసిస్తున్న బీఫామ్ పట్టాదారులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.
- దేవుడి మాన్యంలో వెంకటేశ్వర స్వామి గుడి మరియు కళ్యాణ మండపం కట్టిస్తాము.

16వ డివిజన్
- సత్యనారాయణ నగర్ ప్రాంతంలో మంచినీళ్ల సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

17వ డివిజన్
- డివిజన్ ప్రాంతంలో ఉర్దూ స్కూల్ కట్టిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.

18వ డివిజన్
- రాణి గారి తోట గుడ్ మార్నింగ్ టీ స్టాల్ ప్రాంతంలో అండర్ పాస్ వేయిస్తాము.


19వ డివిజన్
- పకీర్ గూడెం ప్రాంతంలో డ్వాక్రా సంఘం సభ్యుల మీటింగ్ కొరకు రూమ్ కట్టిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ ప్రాంతంలో కమ్యూనిటీ రూమ్ కట్టించి పేవర్ బ్లాక్ వేయిస్తాము.

20వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ కు కొత్త బిల్డింగ్ కట్టిస్తాము.
- డివిజన్ ప్రాంతంలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.
- అమెరికన్ హాస్పిటల్ దగ్గర అండర్పాస్ వేయించి రెండవ వంతెన కట్టిస్తాము.
- కరకట్ట ప్రాంతంలో అవుట్ఫాల్ డ్రైన్స్ పునరుద్ధరిస్తాము.

21వ డివిజన్
- డివిజన్ ప్రాంతంలో కళ్యాణమండపం కట్టిస్తాము.
- డివిజన్ పరిధిలో సొంత ఇల్లు కలిగిన యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తాము.

22వ డివిజన్
- డివిజన్ పరిధిలో ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాము.
- డివిజన్ పరిధిలో ఉన్న దోబీ ఖానాలో రజకుల అవసరం మేరకు షెడ్ ఏర్పాటు చేస్తాము.





శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు
వైయస్ఆర్.సీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి

నమూనా బ్యాలెట్

1	అవినాష్ దేవినేని	(ఫ్యాను)	నీలం రంగు బటన్ ← ■ నొక్కవలసిన బటన్
2.			← ■
3.			← ■
4.			← ■
5.			← ■
6.			← ■
7.			← ■
8.			← ■
9.			← ■
10.			← ■

1 అవినాష్ దేవినేని నమూనా బ్యాలెట్ లో 1 వ నెంబర్

ఫ్యాను గుర్తుకే మన ఓటు

ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అవినాష్ దేవినేని గార్ని అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన



అవినాష్ దేవినేని

విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి

AC:81/MCMC/2024 Certificate No. 53/2024